మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

### మంత్రి పర్యటనకు

# పకడ్బందీగా చర్యలు

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



మంత్రి పర్యటన పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** ఏప్రిల్ 30న రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వనపర్తి జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం మంత్రి వనపర్తి జిల్లాలో పాల్గొననున్న కార్యక్రమం ప్రదేశాలను, హెలిప్యాడ్‌ను కలెక్టర్ సందర్శించారు. అనంతరం కలెక్టర్ తన ఛాంబర్ లో అధికారులతో మాట్లాడి దిశానిర్దేశం చేశారు. మంత్రి పర్యటన సందర్భంగా వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నూతనంగా నిర్మించిన పిజి విద్యార్థుల వసతి భవనం, అధ్యాపకుల భవనం ప్రారంభోత్సవం చేయనున్నారు. మండల అభివృద్ధి కార్యాలయ సముదాయంలో ఏర్పాటు చేసిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభోత్సవం చేస్తారు. అక్కడే రేవల్లి, ఎదుల, శ్రీరంగాపూర్ తహసీల్దార్ కార్యాలయాలకు శంఖుస్థాపన చేయనున్నారు. కెడిఆర్ పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో ఆధునీకరించిన బిసి బాలుర కళాశాఖ వసతి గృహం, డా. బిఆర్ అంబేద్కర్ చెరువు సుందరీకరణ ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం కల్యాణసాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో రైతులకు భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇట్టి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు బాధ్యతలు తీసుకోవాలని బాధ్యతలు అప్పగించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, రోడ్లు భవనాలు కార్యనిర్వాహక ఇంజనీర్ దేశ్య నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, పిడి హౌసింగ్ పర్వతాలు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# సొంతింటి కళ నేరవేరుస్తాం

- ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అవకతవకలకు తావు లేదు
- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** గూడు లేక భార్య పిల్లలను పోషించుకోవడానికి అవస్థలు పడుతున్న పేదోడికి అండగా నిలిచి సొంతింటి కళను నేరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్వహణ పథకం చేపట్టిందని, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసి ఎంపికలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చేస్తామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ భవనంలో నిర్మించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అచ్చంపేట నియోజకవర్గానికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా చేపట్టి అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు కట్టి ఇవ్వాలని అన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని, దాంట్లో భాగంగానే ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో అర్హులైన లబ్బిదారులను ఎంపిక చేయడం జరిగింది త్వరలోనే ఇండ్ల నిర్మాణం చేపడుతామన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా చేపట్టాలని, సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశానన్నారు. అచ్చంపేట నియోజకవర్గనికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డాక్టర్ మల్లురవిలకు అచ్చంపేట నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి వ్యక్తికి సొంతింటి కళ నెరవేర్చడానికి ఈ యొక్క ప్రజా ప్రభుత్వం, ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ఇప్పటికే అర్హులైన లబ్ధిదారులను గుర్తించామని, మరికొన్ని చోట్ల గృహ నిర్మాణం కూడా జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎంపికలో ఎటువంటి అవినీతి, అక్రమాలకు, పైరవీలకు తావు లేకుండా ఎంపిక చేసి నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలందరూ కూడా ఈ యొక్క ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకుని సొంతింటి కళను నెరవేర్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మౌలిక వసతులు పూర్తి చేయాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశం
- ఉదండాపూర్ నిర్వాసితుల స్థలాలపై సమీక్ష



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** ఉదండపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు కేటాయించే స్థలాన్ని అన్ని వసతులతో త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉదండాపూర్ రిజర్వాయర్ కింద వల్లూరు, ఉదండపూర్, తుమ్మల కుంట తండా, రేగడి పట్టి తండా, చిన్నగుట్ట తండా, శామగడ్డ తండా, ఒంటి గుడిసె తండా, పోలేపల్లి వ్యవసాయ క్షేత్రంలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు, అవార్డు అందుకున్న వారందరికి పునరావాసం కింద మూడు వందల గజాల స్థలం, వారి అవసరాలకు ప్రైమరీ హెల్త్ సెంటర్, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, వెటర్నరీ హాస్పిటల్, కమ్యూనిటీ హాల్స్, పార్కులను, ఓవర్ హెడ్ ట్యాంక్, మిషన్ భగీరథ పైపులు వంటి మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తయ్యేలా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ వాటర్ పైపులైన్లు ఇచ్చిన గడువులోగా త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మోహన్ రావు, స్పెషల్ కలెక్టర్ (ఎల్ఎ) మధుసూదన్ నాయక్, ఆర్డీవో నవీన్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, సర్వే లాండ్ రికార్డు, పంచాయతీరాజ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదు కోట్ల పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



ఎమ్మెల్యేను శాలువతో సన్మానించిన మున్సిపల్ కమిషనర్

**అలంపూర్, ఏప్రిల్29 ప్రభాతవార్త:** అలంపూర్ పట్టణంలో వివిధవార్డులలో టీయూఎఫ్ఐడిసి, నిధుల నుండి ఐదు కోట్ల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు అలంపూర్ మున్సిపాలిటీలో ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ, పనులను నాణ్యతతో నిర్మించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. నియోజకవర్గంలో పలు అభివృధి పనులు చెప్పట్టడం జరుగుతున్నదని నియోజకవర్గ అభివృద్దే నా ఆకాంక్ష అని అన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు, మున్సిపల్ కమీషనర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ,వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, ముఖ్తర్, రుక్కుద్దీన్, శానిటేషన్ అధికారి సామెయిల్, కౌన్సిలర్లు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఆన్‌లైన్ మాటున..

# ఆఫ్‌లైన్ జోరు..

- పట్టించుకోని అధికారులు
- వందల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లు
- ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతరు
- అడ్రస్ లేని ఇంటలిజెన్స్



మొల్గర సమీపంలో ఇసుక రీచ్ లను పరిశీలిస్తున్న జిల్లా ఉన్నతాధికారులు (ఫైల్)



ఆన్‌లైన్ మాటున ఆఫ్‌లైన్‌లో జోరుగా కోనసాగుతున ఇసుక అక్రమ రవాణా

**ఉప్పునుంతల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** నల్లమల్ల ప్రాంతంలోని అచ్చంపేట నియోజకవర్గం లోని రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత మండలం వంగూరు, ఉప్పునుంతలకు బోరు బావుల వసతి లేని రైతులకు సాగు నీరు అందించే వాగును కొంతమంది స్వార్థ పరుల కోసం దుందుభి వాగును తోడేస్తున్నారని మొల్గర, పెద్దాపుర్, మామిళ్ళపల్లి, తిరుమలాపూర్ గ్రామానికి చెందిన రైతులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న మనఊరు మనఇసుక పేరిట మైనింగ్ అధికారులు 40పైబడి ఇసుక ట్రాక్టర్లకు అనుమతులు ఇవ్వగా, వివిధ ప్రభుత్వ పథకాలు, ఆలయాల అభివృద్ధి పేరిట వందల సంఖ్యలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని, ఆన్లైన్ మాటున ఆఫ్లైన్ జోరు మితి మీరిపోతుంది. ఇసుక ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్లు లేకుండా తరలిస్తూ ఆన్లైన్ ద్వారా తరలిస్తున్నామని చెప్తున్నారు. ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్ లేకుండా ఆన్లైన్ల ఉంటే మైనింగ్ అధికారులు ఏ విధంగా అనుమతులు ఇస్తున్నారు. నెంబర్ ప్లేట్లు లేని ఇసుక ట్రాక్టర్లు భారీ సంఖ్యలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. మైనింగ్ అధికారుల కనుసన్నల్లో నడుస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. నల్లమల్ల ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇసుక అక్రమ రవాణాకు చెక్కు పెట్టేందుకు ఇసుక రీచ్‌లను పరిశీలించాలని ఉన్నతాధికాలకు ఆదేశాలు జారీ చేయడంతో ఫిబ్రవరి 11న నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌లు మండలంలోని మొల్గర సమీపంలో ప్రవహిస్తున్న దుందుభి వాగు రీచులను అప్పట్లో పరిశీలించి ఇకనుంచి అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పినప్పటికీ నేటికీ అమలులోనికి రాలేదని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వారం రోజులపాటు ఇసుక అక్రమ రవాణా కు చెక్కు పెట్టారు .ఆ తదుపరి జరిగిన పరిణామాలతో విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుందని. ఎక్కడ అభివృద్ధి జరుగుతుందో, ఎక్కడ ఆలయాలు అభివృద్ధి పరుస్తున్నారో సంబంధిత అధికారులు వెల్లడించాలని రైతులు కోరుతున్నారు. అయినప్పటికీ కొంతమంది మాఫియా ఆలయాల పేరుమీద, కొంతమంది ప్రాజెక్టుల పేరు మీద, కొంతమంది అనుమతుల పేరిట దుందుభి వాగును లూటి చేస్తున్నారని ఆయా గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. చిట్ట చివరికి అక్రమ రవాణా జరగకుండా మైనింగ్ అధికారుల చేత ఆన్‌లైన్ ఇసుక రవాణా చేస్తున్నామని హంగామా చేస్తున్న అధికారులు దోపిడీకి నిలయంగా మారింది. నిత్యం ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి 9 గం.ల వరకు అక్రమ రవాణా జోరుగా కొనసాగుతుంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా భారీ సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా అచ్చంపేట, బల్మూరు, లింగాల, నాగర్ కర్నూల్ తదితర పట్టణాలకు తరలిస్తున్నారని ఆయా గ్రామాల రైతులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. దుందుభి వాగు పరివాహక ప్రాంతవాసులు సొంత భవనాలు నిర్మించుకోవాలన్న అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మాఫియాకు ఇచ్చినంత ప్రాధాన్యత సొంత పనులు చేసుకునే వారికి ఇవ్వడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. తమ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు ఖనిజ సంపద తరలిస్తున్నారు తాము నిర్మాణాలు చేపట్టుకుంటే అనుమతులు ఇవ్వాలని కోరితే రెవెన్యూ అధికారులు లక్ష్యాన్ని మించిన నిబంధనలు పెడుతున్నారు. అసలు దుందుభి వాగు లూటికి కారణం ఎవరు పరోక్షంగా నాయకుల ప్రమేయం ఉన్నప్పటికీ, ఇదే అదునుగా భావించిన అనుమతి ఇచ్చే అధికారులు వారి ఇష్టానుసారంగా లక్ష్యాన్ని మించి అనుమతులు ఇవ్వడం, దుందుభి వాగును తోడేయడానికి ప్రధాన సూత్రధారులు అవుతున్నారని చెప్పవచ్చు. ఇసుకను వేసుకొని ఇసుక ట్రాక్టర్ వెళుతున్న అతివేగం చూస్తే ఎప్పుడు ఏం జరుగుతుందో నేమోనని భయాందోళనలకు గురవుతున్నారు.

**ఇంటలిజెన్స్ అధికారుల పర్యవేక్షణ లోపించింది...**

దుందుభి వాగు నుంచి ఇసుక రవాణా జరుగుతున్న సమయంలో ఇంటలిజెన్స్ అధికారులు ప్రత్యేకంగా నిఘా పెడితే మైనింగ్ అధికారుల అనుమతులు ఎన్ని ట్రాక్టర్లు, మైనింగ్ మాటున జరుగుతున్న అక్రమరవాణా ఎంత అనే విషయాలు వెలుగులోకి వస్తాయని చెప్పవచ్చు. కానీ ఇంటలిజెన్స్ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా విఫలమైందని చెప్పవచ్చు. దుందుభివాగు పరిసర ప్రాంతాల నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లపై ఇంటెలిజెన్స్ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉప్పునుంతల మండలం అంటే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అక్రమ ఇసుక రవాణాకు సులువుగా ఉందని అధికారుల దృష్టి, నాయకుల దృష్టి ఏర్పడింది. భవిష్యత్ తరాల్లో భూగర్భ జలాలు గంటి పోయి వ్యవసాయ సాగు చేసుకునే అవకాశాలు లేకుండా పోయే ప్రమాదం వస్తుందని ఆ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రాంతాల నుంచి ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలించడం సరికాదని చెప్పుకోలేని పరిస్థితికి తాము ఉన్నామని సదగోడు, మొల్గర, పెద్దాపుర్, మామిళ్ళపల్లి, దాసర్లపల్లి, తిరుమలాపూర్ తదితర గ్రామవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి సారించి దుందుభీ వాగు నుంచి ఆన్‌లైన్ మాటున ఆఫ్‌లైన్ పేరిట జరుగుతున్న రవాణాకు చెక్కు పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# బొలెరో వాహనం బీభత్సం

**ఇద్దరు నర్సింగ్ కాలేజీ విద్యార్థినీలు మృతి**

**పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలు**



మృతి చెందిన నర్సింగ్ విద్యార్థినులు



గద్వాల ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే కలెక్టర్

**గద్వాల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మఖ్తల్ కు చెందిన మహేశ్వరి (20), వనపర్తికి చెందిన మనీషా శ్రీ(21) అనే ఇద్దరు నర్సింగ్ విద్యార్థినులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరికొందరి విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే గద్వాల జిల్లా కేంద్రంలోని కొత్త హౌసింగ్ బోర్డు లోని రిక్వెస్ట్ బస్ స్టాప్ దగ్గర బస్సు కోసం ఎదురు చూస్తున్న గద్వాల నర్సింగ్ కాలేజీ విద్యార్థినులపైకి ఆకస్మాత్తుగా ఒక బొలెరా వాహనం వేగంగా దూసుకు వచ్చి విద్యార్థులను ఢీకొడుతూ వేగంగా కరెంటు స్తంభాన్ని ఢీ కొట్టింది. ఆ సమయంలో ఇద్దరు విద్యార్థినులను ఈడ్చుకొని కరెంటు స్తంభాన్ని ఢీకొట్టి ఆగిపోయింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు చనిపోగా మరికొందరికి గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన పోలీసు అధికారులు వారిని హుటాహుటిన గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెలే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు అనంతరం ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. జిల్లా కలెక్టర్ బీ.ఎం సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు లు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. వైద్యులకు సూచిస్తూ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రమాదానికి గల కారణం అధిక స్పీడ్ అని అక్కడ ఉన్న ప్రత్యేక సాక్షులు అంటున్నారు. అదేవిధంగా మంగళవారం జములమ్మ జాతర ఉండటంతో రోడ్డు ఎక్కువ రద్దీగా ఉండటం కూడా మరో కారణం అని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.

# భూభారతితో భూ వివాదాలన్నీ పరిష్కారం : ఎమ్మెల్యే , కలెక్టర్



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, కలెక్టర్ విజయేంద్రబోయి

**నవాబుపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న భూభారతి చట్టం పేదల రైతులు, ప్రజల చుట్టం అనీ, దీని ద్వారా రాష్ట్రంలోని భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నవాబ్‌పేట్ మండల కేంద్రంలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి జడ్చర్ల శాసనసభ్యులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల భూములకు పట్టా పాస్‌బుక్‌లు ఇవ్వకుండా ఎన్నో రకాలుగా వారిని ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు. భూభారతి చట్టం రైతుల చట్టం, భూ వివాదల శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూ భారతి చట్టం అని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తికి ఆధార్‌లాగా, ప్రతి భూమికి భూదార్ కార్డుని ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ముఖ్యఅతిథి కలెక్టర్ విజయేంద్ర బోయి మాట్లాడుతూ భూమి రికార్డులను మోసపూరితంగా మార్చి ప్రభుత్వ, భూధాన్, అసైన్డ్, దేవాదాయ, భూములను ఎవరైనా పట్టా చేసుకుంటే వాటిని రద్దు చేసేలా సీసీఎల్ఏకి అధికారాలు ఉంటాయన్నారు. కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ తెచ్చామని, ఎవరి భూమి అయిన వేరే వాళ్ళకు తప్పుగా నమోదైతే ఎమ్మార్వో, ఆర్డీవో, జేసీ, కలెక్టర్‌కు అప్పీలు చేసుకొని పరిష్కరించుకోవచ్చాని అన్నారు. ప్రతి సమస్య పరిష్కారానికి నిర్ణీత గడువు ఉంటుందని, ఆ గడువులోపుగానే సమస్యలు పరిష్కారమో తాయని, అందుకే భూ భారతి చట్టం వచ్చాక రైతులు తమ భూ సమస్యల పరిష్కారానికి అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని అభిప్రాయపడ్డారు. ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో రైతులకు అన్ని సమస్యలు గ్రామంలోనే పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. జూన్ నెలలో ప్రతి గ్రామంలో అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు, ప్రజలకు అన్ని సేవలు అందించేలా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చిందని అనిరుధ్ రెడ్డి వివరించారు. ధరణి వల్ల రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఆర్ఓఆర్ చట్టం భూభారతితో సులభంగా పరిష్కారం అవుతుందన్నారు. ధరణి రిజిస్ట్రేషన్ లో పొరపాటు జరిగిన సరిదిద్దుకునే అవకాశం ఉండేది కాదని, పేద రైతులు కోట్ల చుట్టూ తిరగాల్సి వచ్చేదాని వ్యాఖ్యానించారు. ధరణి వల్ల అన్నదమ్ములు, కుటుంబ సభ్యుల మధ్య తగాదాలు పెట్టిందని వివరించారు. ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం మొత్తం పారదర్శకంగా ఉంటుందని అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, తమ సమస్యలను పరిస్కరించుకోవాలని కోరారు. వచ్చే వారం నుండి ప్రతి సోమవారం ఒక్కొక్క మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకుంటానని అన్నారు. కార్యక్రమంలో మండల అధికారులతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య, ఏఎంసీ చైర్మన్ హరిలింగం, వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, బంగ్లా రవీందర్, మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమేష్ గౌడ్, నవాజ్ రెడ్డి, బోవల్ల రాజశేఖర్, ఖాజా, శ్రీహరి, బంక వెంకటయ్య, రవి కిరణ్, మైనుద్దీన్, కొత్త గొల్ల బాలరాజు, హమీద్ మహేక్ ఎస్సీ సెల్ ప్రేమ్‌చంద్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతన్న ఆగం.. ఆగం..

- గన్ని బ్యాగుల కొరత..!
- కల్లాల్లో నే వరి ధాన్యం



కల్లాలలోనే వరి ధాన్యం కుప్పలు

**చిన్న చింతకుంట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యం అమ్ముకోవడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి అక్కడ ఆరబెట్టి అమ్ముకుందామంటే గన్ని బ్యాగులు లేక కల్లా లోనే వరి ధాన్యం కుప్పలుగా పోసి సాయంత్రం అయిందంటే అకాల వర్షాలు, గాలులతో నిరంతరం పడిగాపులు కాస్తూ రైతన్న ఆగం ఆగం అవుతున్నాడు. ముచ్చింతల సింగిల్ విండో పరిధిలోని లాల్ కోట గ్రామంలో రైతులు 15 రోజులుగా కల్లాలలో వరిధాన్యాన్ని ఆరబెట్టి కుప్పలుగా పోసుకున్న ఇప్పటికీ తూకాలు కాక కలాలలోనే వరి ధాన్యం వద్ద పడికాపులు కాస్తున్నారు. సింగిల్ విండో సొసైటీకి 42,000 పైగా గన్ని బ్యాగులు అవసరం ఉన్న ఇప్పటికి 9,500 గన్ని బ్యాగులు మాత్రమే రావడం జరిగిందని సీఈవో తెలి పారు. దీంతో రైతులు గన్ని బ్యాగుల కొరకు సింగల్ విండో కార్యాలయం -మిగతా3లో..

### వరి ధాన్యాన్ని కొనుగోలు

# చేయాలని రాస్తారోకో



గోవర్ధనగిరిలో రైతులు రాస్తారోకో

**వీపనగండ్ల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని గత వారం రోజుల నుంచి ఐకెపి కేంద్రం ద్వారా వరి కొనుగోలు తక్కువ శాతం ఉన్నాయని మిల్లర్లు వేధిస్తున్నారని తూకం చేసినటువంటి వరి ధాన్యాన్ని ఇల్లాలు దింపుకోకుండా రైతులను వేధిస్తున్నారని మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గోవర్ధనగిరి గ్రామంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారుల యొక్క ఆదేశాల -మిగతా3లో..

## నేడు వనపర్తికి రానున్నా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభాలు చేయనున్న మంత్రి**



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయుటకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తికి రానున్నారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మధ్యాహ్నం 2 గంటలకు హెలిపాడ్ ద్వారా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంటారని, 2:10 గంటలకు మెడికల్ కళాశాల వద్ద నూతనంగా నిర్మించిన బాలికల వసతి గృహాన్ని, కళాశాల ప్రధానాచార్యుల నివాస సముదాయాన్ని ప్రారంభిస్తారన్నారు. 2:20 నిమిషాలకు వనపర్తి ఎంపిడిఓ కార్యాలయ సముదాయంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభిస్తారన్నారు. రేవల్లి, ఏదుల, శ్రీరంగాపురం మండలాలకు నూతనంగా మంజూరైన తాసిల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణాలకు ఇక్కడే శంకుస్థాపన చేసి, ఎస్సీ రెసిడెన్షియల్ వసతి గృహ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మధ్యాహ్నం 2:30 నిమిషాలకుకు శ్రీకృష్ణదేవరాయ పాలిటెక్నిక్ కళాశాల బిసి వసతి గృహం పునరుద్ధరణ పనులను ప్రారంభిస్తారు. 2: 40 గంటలకు నల్లచెరువు మినీట్యాంక్ బండ్ అభివృద్ధి పనులను ప్రారంభించి, మధ్యాహ్నం 3 గం.లకు పట్టణంలోని కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ముస్లిం మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని, అనంతరం వనపర్తి మండల భూభారతి చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంధాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్యతోపాటు సింగిల్విండో అధ్యక్షులు ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు, వ్యవసాయ అనుబంధ సంఘాల నాయకులు, వనపర్తి పట్టణం, వనపర్తి మండలం పరిధిలోని అన్ని గ్రామాల, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సభ్యులు, ఎన్ఎస్‌యుఐ సంఘాల నాయకులు, సభ్యులు, మహిళా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ పెద్దలు, పార్టీ శ్రేణులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విభాగాల నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**వంగూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** వంగూరు మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త మల్లెపాకుల పెద్ద మైసయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల లక్ష్మారెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించి మృతుడి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. మృతుడి కుటుంబాన్ని మల్లెపాకుల వెంకటయ్య, మల్లెపాకుల ప్రసాద్, యాదగిరి, మాజీ వార్డుమెంబర్ సైదులు, దొడ్డివిష్ణు, కొమిరె అనిల్ తదితరులు పరామర్శించారు.

## పేదలకు ఆర్థిక భరోసా.. సీఎం సహాయ నిధి

**అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**అచ్చంపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరప్రధాయినిగా నిలు స్తోందని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలందించేందుకు సీఎం కేసీఆర్ రూపొందించారని ఆయన తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పలువురు లబిద్దారులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలను ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ముం దుంటుందన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎప్పుడు అధైర్యపడకుండా ఉండాలని ఆయన సూ చించారు. పేద ప్రజలందరూ కూడా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందించే ఈ యొక్క అవకా శాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి ఈ యొక్క ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యక్రమం ఎంతో ఉపయో గపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇంటర్మీడియట్ ఇంప్రూవుమెంట్‌కు చివరి రోజు

**అలంపూర్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** నేడు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇంప్రూవ్ మెంట్, రీకౌంటింగ్, రీవాల్యుయేషన్, ఐ.పి.ఏ.ఎస్ ఈ 2025 అడ్వాన్స్ సప్లమెంటరీ ఫీజు కట్టడానికి చివరి తేదీ అని ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఎమ్. హృదయరాజు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా లోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు తెలియజేయడమేమనగా, ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణత సాధించిన ప్రథమ, ద్వితీయ, సంవత్సరము విద్యార్థులు తమకు వచ్చిన మార్కులను ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా రీకౌంటింగ్, రీవాల్యుయేషన్, కు ఉత్తీర్ణత సాధించని విద్యార్థులు అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు ఫీజు కట్టడానికి నేడు చివరి తేదీ కావున ఇంటర్మీడియట్ విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి ఫీజు కట్టుకోవడానికి చివరి తేదీ గనుక అందరూ ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని వారి, వారి, కళాశాలలో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ ఫీజు కట్టుకోవచ్చని రీకౌంటింగ్, రీవాల్యుయేషన్, మీసేవ ద్వారా కూడా కట్టుకోవచ్చని ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి విద్యార్థులకు తెలిపారు.

## గువ్వలోనిపల్లిలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం



గువ్వలోనిపల్లిలో వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గువ్వలోనిపల్లి గ్రామంలో మంగళవారం ఆర్‌డిటి (రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్) సంస్థ ఆధ్వర్యంలో ఆధునిక ఆర్వో (రివర్స్ ఆస్మోసిస్) తాగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేశారు. గ్రామస్థుల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని సంస్థ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్‌డిటి సంస్థ ప్రతినిధులు డా. సైఫుల్లా ఖాన్, సుధాకర్ రెడ్డి, రామ్మోహన్, అంజి హాజరై మాట్లాడారు. గ్రామ ప్రజల ఆరోగ్య భద్రతే తమ ప్రాధాన్యమని వారు తెలిపారు. ఇవేకాకుండా గ్రామ దేవాలయకమిటీ పానుగంటి లక్ష్మినరసింహ, గ్రామకమిటీ సభ్యులు రేణయ్య, రాజేందర్ రెడ్డి, సైదులు, అలివేల, రమ తదితరులు పా ల్గొన్నారు. స్థానికులు పెద్దఎత్తున హాజరై, తమగ్రామంలో ఇటువంటి ఆధునిక సదుపాయం ఏర్పాటు చేయడంపై వారిని ప్రత్యేకంగా అభినందించారు. తాము తాగునీటి కోసం దూర ప్రాంతా లకు వెళ్లాల్సిన అవసరం ఇక లేకుండా పోయిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఆర్వో ప్లాంట్‌ను సమర్థంగా నిర్వహిస్తూ ఎక్కువ మందికి ఉపయోగపడేలా చూడాలని గ్రామ పెద్దలు ఆర్‌డిటి సంస్థ వారిని కోరారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** పెండింగ్ వేతనాల కోసం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు సోమవారం అదనపు కలెక్టర్ దేవ సహాయంకు వినతి పత్రం అందించారు. 3 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని నాగర్ కర్నూల్ జిల్లా అదరపు కలెక్టర్ దేవ సహాయంకు వినతి పత్రం అందించామని, వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. వినతి పత్రం అందించిన వారిలో డీఆర్డిఓ చిన్న ఓబులేష్, జిల్లా జేపీసీ చైర్మన్ బాలయ్య ఆధ్వర్యంలో జిల్లాలోని ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఏపీవోలు, ఈసీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం జరిగేనా

**అసైన్డ్ భూమిలో రైతు పూర్తిగా హక్కుదారుగా ఉంటాడా.. ధరణి లోపభుఇష్టాలు భూభారతిలో కూడా ఉన్నాయా**



**వీపనగండ్ల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులకు మేలు జరుగుతుంది అని చెప్పి ప్రచారం పొగడ్తలతో 15 నెలల తర్వాత ధరణి పోర్టబుల్ వెబ్సైట్ ఏదైతే ఉందో దాన్ని రద్దుచేసి దాని స్థానంలో భూ భారతి వెబ్సైటును తీసుకువచ్చి రైతులకు భూ సమస్యలు లేకుండా వారికి సజావుగా వారి హక్కులు వారికి దక్కే విధంగా దీని ద్వారా జరుగుతుంది అని ప్రభుత్వం బాకాలు ఊదుతూ సభలు నిర్వహించి చెబుతున్న విషయం మనందరికీ తెలిసిందే. అయితే ప్రభుత్వం ఏదైతే భూభారతిలో తీసుకువచ్చిన చట్ట సవరణను ఒకసారి మనం పరిశీలన చేస్తే గతంలో ధరణిలో జరిగిన తప్పులు ఇందులో కూడా జరగవు అని గ్యారెంటీ చెప్పలేము అన్నది రైతుల అభిప్రాయాలు అయితే గతంలో ఒక రైతు అసైన్డ్ భూమిని వేరే వేరే రైతుకు అమ్మకం గాని కొనుగోలు గాని చేయడానికి వీలు లేనటువంటి సందర్భంలో అది వారసులకే వారసత్వంగా దక్కే భూమి అయితే వేరే ఇతరులకు చట్టంలోని లోసుగులను అధికారులు ఆసరా చేసుకొని అసైన్డ్ పట్టాదారుని చనిపోయినట్లు సృష్టించి పేర్లు మార్పిడి చేయడం జరిగింది. ఆ సమస్య భూభారతిలో జరగదా అన్నది ప్రశ్న. అంతేకాక గత అనేక సంవత్సరాల క్రిందట భూములు సాదా బైనామా ద్వారా అమ్మకం కొనుగోలు జరగగా అవి ధరణి కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి హక్కులు అమ్మినటువంటి వ్యక్తి చేతుల్లోకి వెళ్లిపోయాయి. అది కొనుగోలు చేసినటువంటి రైతు ఎవరైతే ఉన్నారో వారు హక్కుదారులుగా లేకుండా పోయింది. అంతేగాక గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇచ్చిన పాసుబుక్కుల ఆధారంగా చూస్తే అప్పట్లో రైతులకు భూమి సమస్యలు పెద్దగా లేవు ధరణి వెబ్సైట్ వచ్చిన తర్వాతనే భూ సమస్యలు విపరీతంగా రైతులను వేధింపులకు గురిచేసింది అంతేకాక అప్పట్లో ఇచ్చిన పాస్ బుక్ లో పట్టాదారు అనే కాలంతోపాటు కాస్తుదారు అనే కాలం కూడా ఉండేది కాస్తదారు కాలం ఉండడం వల్ల రైతుకు కొంత ఊరట లభించేది. దాన్ని తీసివేయడం ద్వారా పూర్తిగా హక్కుదారుడు పట్టాదారుగా ఎవరైతే ఉంటారో వారే వచ్చే అవకాశం ఏర్పడింది .అది ఇప్పుడు హక్కుదారుగా భూభారతిలో కూడా చేరుస్తారా అన్నది ప్రశ్నార్థకంగా ఉన్నది. అదే విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అసైన్డ్ కమిటీ అనేది ఏర్పాటు ఉండేది ఆ కమిటీ ద్వారా పేదలు అసైన్డ్ భూములను దున్నుకోవడం శిస్తూ చేస్తే దాని ఆధారంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కమిటీ నిర్ణయించి వారికి అసైన్డ్ పట్టా ఇచ్చే ఏర్పాటు చేసేది కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి ఉన్నదా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. దానితోపాటు సాదా బైనామా ద్వారా పట్టా కొనుగోలుదారు పొందడానికి అవకాశం ఉన్నదా అన్నది కూడా స్పష్టంగా లేదు. ఇది ఒక సమస్య అయితే ప్రధానంగా వారసత్వం కింద భూమి మార్పిడి చేయాలంటే ధరణి వెబ్సైట్లో పన్ను విధించడం ఏర్పాటు చేశారు .భూభారతిలో ఆ సమస్యను లేకుండా చేశారా అన్నది ఇక్కడ ఒక ప్రశ్నార్థకంగా రైతులను వేధిస్తున్న సమస్య వారసత్వం క్రింద తండ్రి నుండి పిల్లలకు రికార్డు మార్పిడి జరిగే సందర్భంలో చాలాను అనేది గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ లో లేదు ధరణి వెబ్సైట్ వచ్చిన తర్వాతనే ఈ సమస్య వచ్చింది అయితే వారసత్వం క్రింద రికార్డులలో భూమిని మార్పిడి చేసుకోవడానికి ప్రభుత్వానికి చాలా ద్వారా ఎందుకు అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు ఆ సమస్యను లేకుండా చేశారా అన్నది రైతులను వేధిస్తున్న ప్రశ్న దీనితోపాటు భూమిపై పట్టాదారుగా ఒకరు ఉంటే కాస్తులో ఒకరు ఉంటారు దాన్ని ఏ విధంగా పరిష్కారం చేస్తారు అన్నది భూ భారతి లో స్పష్టంగా లేదు. ఒక సర్వే నెంబర్ లో ఉన్న భూమి 10 ఎకరాల అయితే ఒక నలుగురు రైతులు పేర్లతో 12 ఎకరాలు పట్టాగా గుర్తించినప్పుడు వారిలో భూమిని ఎవరికి తగ్గించాలి ఎవరికి తీసివేయాలి అనే సమస్య ఇప్పటికీ జటిలంగా ఉన్నది ఈరకంగా మండలంలోని పుల్గర్ జర్ల రంగవరం, వల్లభాపురం, తండా బొల్లారం తదితర గ్రామాల శివార్లలో ఉన్న భూముల సమస్యలు జటిలంగా ఉన్నవి సమస్యలు ఉన్న రైతులు గతంలో దరఖాస్తులు ప్రభుత్వానికి విన్నవించుకోవడం జరిగింది అయితే ఆ దరఖాస్తులను పూనం పరిశీలించకుండా మళ్లీ భూభారతి వచ్చిన తర్వాత భూ సమస్యలపై నూతనంగా దరఖాస్తులు పెట్టుకోండి అని రైతులకు చెబితే అది ఎలాంటి పరిష్కారాలకు దారితీస్తుంది అన్నది ఇక్కడ చూడవలసి ఉన్నది ఈ రకంగా రైతులను ధరణి భూభారతి అనే వెబ్సైట్ల ద్వారా రైతులు మీ సేవల్లో వెంటా తిరిగి అయోమయానికి గురి చేయడం తప్ప సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయా అన్నది ప్రశ్నార్థకంగా మిగులుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై రైతులలో అవగాహన కలిగించాలని రైతు సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పినప్పటికీ అవి జూన్ నెలకు వాయిదా వేయడం వల్ల ఫలితం లేదన్నది ఇంకో వాదన ఈ రకంగా ప్రభుత్వం కొన్ని సమస్యలను దాటవేయడం తప్ప అందులో కులంకషంగా అధ్యయనం చేసినట్లు లేదు అని రైతులు వాపోతున్నారు. అధికారుల దగ్గరికి భూ సమస్యతో రైతులు వెళ్లినప్పుడే ఆ సమస్యను ఎలా పరిష్కరించాలి అనే అంశం ఆలోచనలోకి వస్తుంది అని రైతులు అంటున్నారు. ఈ సమస్యలపై రెవెన్యూ ఆర్డీఓ కార్యాలయాల చుట్టూ రైతులు తిరుగుతూ అక్కడ పరిష్కారం కాకపోతే కోర్టుల చుట్టూ వెళ్లడం తప్ప వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా భూభారతిలో చూపిస్తారా అన్నది రైతులు వేచి చూస్తున్నారు.

# బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యము విద్యకు అంతరాయం

**- ఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్**




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చిన్నమ్మ థామస్

**వనపర్తి టౌన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** బాల్య వివాహల కారణంగా బాలికల ఆరోగ్యము, విద్యకు అంతరాయం కలిగిస్తుందని, బాల్యవివాహాల జాతీయ సగటు రేటు 23.3గా ఉందని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే పేర్కొందని ఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ అన్నారు. వనపర్తిలో మంగళవారం అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా జరగనున్న బాల్యవివాహాల నిర్మూలనపై ఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలకు ఏ మతం మద్దతు ఇవ్వదని, బాల్య వివాహాలను నిర్మూలించడంలో మత పెద్దలు, మత విశ్వాసకులను భాగస్వామ్యం కావాలన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 416 జిల్లాల్లో మత ఆధ్యాత్మిక వేత్తలతో ప్రార్థన స్థలాలు, కమ్యూనిటీ సెంటర్లు, మార్కెట్ల వద్ద బాల్య వివాహాలకు వ్యతిరేకంగా బ్యానర్లు, ప్లకార్డులను ప్రదర్శించడం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బాల్య వివాహం చట్ట ప్రకారం నేరం శిక్షార్హమైనది అనే గుర్తు చేస్తూ వీడియోను రూపొందించడం జరుగుతుందని ఈ వీడియోను చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా అనే హ్యాష్ టాగ్ తో సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయవలసిన అవశ్యకత ఎంతైన ఉందని పేర్కొన్నారు. బాల్య వివాహ రహిత భారతదేశం నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా 2022 నుంచి 160 ఎన్జీవోలు కృషి చేస్తున్నాయనీ తెలిపారు. 2030 నాటికి బాల్యవివాహాల రేటును 5నిష్పత్తికి తగ్గించడానికి ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందని అన్నారు. భారతదేశంలో 9 ప్రధాన మతాలు (హిందూ, ఇస్లాం, క్రైస్తవం, సిక్కు, జైనం, బౌద్ధం, జుడాయిజం, బహా, జోరాస్ట్రిజం)చెందిన 17 మంది మత పెద్దలు బాల్యవివాహాలను నిర్మూలించేందుకు ఏకతాటి పైకి వచ్చి బాల్యవవాహాలను నిర్ద్వంగా ఖండించారన్నారు. బాల్యవివాహాలను అంతం చేయడానికి దేశవ్యాప్తంగా 400 జిల్లాల్లో జస్ట్ రైస్ ఫర్ చిల్డ్రన్స్ పనిచేస్తుందని తెలిపారు. ఒక్కరోజులో భారతదేశం అంతట 23 కోట్ల మంది పౌరులు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సమాజానికి అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారన్నారు. దేశవ్యాప్తంగా ఏకకాలంలో సుమారు రెండు లక్షల బాల్యవివాహాలను గ్రామస్థాయిలో అడ్డుకున్నారనీ తెలియజేశారు. బాల్యవివాహాలు మాత్రమే కాకుండా బాల కార్మిక వ్యవస్థ, పిల్లల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అనేక అవగాహన కార్యక్రమాలు, ప్రతిజ్ఞలు, పోస్టర్ విడుదల కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని చిన్నమ్మ థామస్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, సఖి లీగల్ అడ్వైసర్ కృష్ణయ్య, యాక్సిస్ టు జస్టిస్ వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ ఎడ్విన్, మహబూబ్‌నగర్ జిల్లా కోఆర్డినేటర్ కన్నన్, గద్వాల్ జిల్లా కోఆర్డినేటర్ చంద్ర శేఖర్, సోషల్ మొబైలెజర్ రాజశేఖర్, ఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు శ్రీ లక్ష్మి, జ్యోతి అరుణ పాల్గొన్నారు.

## కుల మతాలకతీతంగా మునిరంగస్వామి ఆట విజయవంతం



నాటకంలో పాల్గొన్న వారిని సన్మానిస్తున్న దృశ్యం

**నవాబుపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** గ్రామాలలో కుల మతాలకతీతంగా కలిసి ఉంటారనే మాటకు కూచూరులో ఆడిన మునిరంగస్వామి వీధి నాటకం నిదర్శనంగా కనపడింది. మండల పరిధిలోని కూచూరు గ్రామంలో గత మూడు రోజులుగా మునిరంగస్వామి వీధి నాటకం ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన యువకులు, వృద్ధులు కలిసి నాటక ప్రదర్శన చేయగా వారికి అన్ని విధాల అండగా మేము నాటకంలో పాలు పంచుకుంటామంటూ ఆర్థికంగా సహాయం చేయడ మే కాకుండా మూడు రోజుల వీధి నాటకంలో బీసీ ముదిరాజులు కురుమ ముదిరాజు గొల్ల సోదరులు క్రిస్టియన్ సామాజిక వర్గానికి చెందిన వారు మూడు రాత్రులు నిద్ర పోకుండా వారితో మమేకమై ఆటలో సహాయపడుతూ కోరసులో సహాయపడుతూ వారితో పాటు వీధి నాటకంలో పాల్గొని విజయవంతంగా మూడవరాత్రి వీధి నాటకా న్ని ముగించారు. నాటకంలో ముని రంగస్వామి సమాజ సమయం లో ముస్లింలు చదివింపులు కూడా చేయడం విశేషం. వేషాదరణ పాత్రల్లో ప్రవేశ దూతలు విగ్నేశ్వరుడు కుమార స్వామి పాత్రలో కర్రే సాత్విక్, సహాయ పంతులుగా గౌరవ సలహాదారులుగా బైండ్ల రాములు వ్యవహరించారు. తలారి లక్కీ, భూదేవిగా తలారి నర్సింలు, నారదునిగా తలారి లింగం విష్ణుమూర్తి రాజా ఋషిగా కర్రేరాములు, బ్రహ్మదేవుడిగా బ్యాగరి చెన్నయ్య, పెద్ద మాధవ చక్రవర్తిగా తలారి శాంతయ్య, తిరుమలనాథ స్వామిగా తలారి కురుమయ్య తోట లక్ష్మమ్మగా బుగ్గ రాములు, హేమంత్, సల్మాన్ రాజు, నల్లారెడ్డిగా కేశవులు ఎరుకలసానిగా పోలేపల్లి కృష్ణయ్య పాత్రలు ధరించారు.

## మానసిక వికాసానికి వేధికగా వేసవి కాల నృత్య శిక్షణ శిబిరాలు



నృత్య శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** బాల్యంలో మానసిక వికాసానికి వేధికగా వేసవి నృత్య శిక్షణ శిబిరాలు ఉపయోగపడతాయని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్‌లు అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని కంచిపురం మాల్ ఎదురుగా మాలిక్ బైక్ పాయింట్ దగ్గర జెఎస్ అకాడమీ డాన్స్ మాస్టర్ శేఖర్ ఆధ్వర్యంలో వేసవి కాల నృత్య శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ శిబిరాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీమంత్రి చిత్తరంజన్‌దాస్‌లు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 17 సంవత్సరాల నుండి కల్వకుర్తి పట్టణంలో ఎంతోమంది నృత్య కళాకారులను తీర్చిదిద్ది వారిని సినీ, టీవీ రంగంలో ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దారని వారన్నారు. నరేందర్‌ను అద్భుతమైన డాన్స్ మాస్టర్‌లాగా అందించిన ఏకైక సంస్థ జెఎస్ డాన్స్ అకాడమీ విద్యార్థిని, విద్యార్థులను యువతి యువకులను శారీరక మానసిక ఉల్లాసం కోసం వారిలో సృజనాత్మకత శక్తిని పోటీ తత్వాన్ని పెంపొందించడం కొరకు వేసవికాలం నూతన శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ శిబిరం ద్వారా పిల్లలు వేసవి సెలవులను వృధా చేయకుండా కళను నేర్చుకోవడానికి అవకాశం లభిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, నాయకులు షాన్‌వాజ్ ఖాన్, గోరటి శ్రీనివాసులు, ఎజాజ్, సూర్య ప్రకాష్ రావు, మధు, బిజెపి నాయకులు దుర్గ ప్రసాద్, బాబి, సీఐ నాగార్జున, డాక్టర్ శివరాం, ఎంఈఓ శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## కెసిఆర్ ప్రసంగం అక్షరసత్యం : మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్



**బిజినేపల్లి, ఏప్రిల్29 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో ఫెయిల్ అయిందని కెసిఆర్ చేసిన ప్రసంగం అక్షరసత్యమని మాజీ ఎంపీపీ పుప్పాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి ఇంటి వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 25 ఏళ్ల బిఆర్ఎస్ రజతోత్సవ సభలో అశేష జనవాహినిగా పాల్గొన్న కార్యకర్తలు, అభిమానులు ఉద్యమకారులకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే స్కీముల పేరుతో స్కాములకు పాల్పడే పార్టీ అని జగమెరిగిన సత్యం అన్నారు. నాడు తెలంగాణరాష్ట్రాన్ని ఇచ్చినట్టే ఇచ్చికాంగ్రెస్ తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిందని కెసిఆర్ ఉద్యమ ఫలితంగానే రాష్ట్రం సిద్ధించిందన్నారు. 14వందల అమరులబలిదానాన్ని అపహాస్యం చేశారని నాడు సీఎం రేవంత్ రెడ్డి సోనియా గాంధీ బలిదేవతగా వర్ణించి నేడుతెలంగాణ తల్లిగా వర్ణించడం బాధాకరమన్నారు. ఎన్నికలసందర్భంలో తెలంగాణప్రజానీ కానికి ఢిల్లీ గాంధీ .లు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కావస్తున్న ఇచ్చిన 6 గ్యారంటీలకు దిక్కు లేదన్నారు. ఎల్కతుర్తి సభను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయించేలా ప్రజల తరఫు న ప్రశ్నిస్తామన్నారు. త్వరలోనే నియోజకవర్గంలోని పల్లె పల్లెలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పర్యటనలు ఉంటాయని నియోజ కవర్గ ప్రజలకు అండదండగా ఉంటూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు సురభి శేఖర్ రావు బాలస్వామి అశోక్ మాధవరెడ్డి మహేష్ రావు తిరుపతిరెడ్డి వెంకట్ రెడ్డి ఎండిగపూర్ లక్ష్మయ్య కృష్ణయ్య ఎర్రబాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెబ్బేరు ఆదిత్య పరాశ్రీ రాక

**పెబ్బేరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** పెబ్బేరు అయ్యప్పస్వామి ఆలయంలో శ్రీ లలితా త్రిపుర సుందరిదేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి నారాయణపేట జిల్లా మక్తల్ లోని అంబాత్రయ క్షేత్ర వ్యవస్థాపకులు ఆదిత్య పరాశ్రీ, నేరడగంలోని పశ్చిమాద్రి సంస్థాన విరక్తమఠం పీఠాధిపతి పంచమ సిద్ధి లింగ మహా స్వామి హాజరు కానున్నారని అయ్యపసేవా సమితి సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## విశిష్టంగా చండీ యాగ మహోత్సవం



వైభవంగా చండీ యాగ మహోత్సవం

**పెబ్బేరు ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** పెబ్బేరు శ్రీశ్రీశ్రీ ధర్మశాస్తా అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా రెండోరోజు మంగళవారం ఆలయంలో వేద పండితులు చండీ యాగాన్ని విశిష్టంగా, వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు, లలిత త్రిపుర సుందరి దేవి మలాధారణ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**బాలానగర్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రం సాదు వెంకటరెడ్డి వెంచర్ సమీపంలోని దుందుభి వాగులో మంగళవారం ఉదయం 10 గం.లకు గుర్తు తెలియని వ్యక్తి నీటపై తేలియాడుతూ కనిపించాడు. వెంటనే స్థానికులకు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. ఎస్సై లెనిన్ తెలిపిన వివరాల మేరకు మృతుడి ఆనవాళ్లను బట్టి హిందు మతానికి చెందిన వాడని, సుమారు 40 నుంచి 45 సంవత్సరాల వయస్సు ఉండవచ్చునని, ఐదు ఫీట్ల రెండు ఇంచుల ఎత్తు కలిగి ఉన్నాడని, మృతుడి శరీరంపై ఆకుపచ్చని టీ షర్టు, పాయింట్ ధరించి ఉన్నాడన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జడ్చర్ల ఆసుపత్రికి తరలించమన్నారు. పంచాయతీ కార్యదర్శి జగన్ నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామన్నారు. ఎవరికైనా మృతుడి ఆచూకీ తెలిస్తే బాలానగర్ ఎస్సై లెనిన్ ఫోన్ నెంబర్ 87126 59346 సంప్రదించాల్సిందిగా కోరారు.

## రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్‌గా డా.కోళ్ల నర్సింలు

**కోయిల్‌కొండ, ఏప్రిల్29 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు వేసవి సెలవుల్లో శిక్షణ ఇచ్చేందుకు సబ్జెక్టు నిపుణులను రాష్ట్ర రిసోర్స్ పర్సన్‌లు (ఎస్ఆర్పీలుగా) పాఠశాల విద్యాశాఖ ఎంపిక చేసింది. రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్‌గా మండలంలోని ఇబ్రహీంనగర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా. కోళ్ళ నరసింహులు మహబూబ్‌నగర్ జిల్లా నుండి ఎంపికయ్యారు. ప్రధానోపాధ్యాయులు డా. కోళ్ళ నరసింహులు ఎంపిక పట్ల పాఠశాల విద్యాశాఖ, ఉపాధ్యాయ సంఘాలు ఆయనను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## రైతన్న ఆగం.. ఆగం..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ఎదుట రైతులు ఎదురుచూస్తున్నారు.సింగిల్ విండో కార్యాలయానికి చైర్మన్ ఉమామహేశ్వర్ రెడ్డి చేరుకోవడంతో గన్ని బ్యాగుల సమస్యను తీర్చాలని రైతులు కోరడంతో వ్యవసాయ శాఖ ఏఈఓతో ఫోన్‌లో మాట్లాడుతూ ధాన్యానికి సరిపడా గన్ని బ్యాగులు అందించాలని అధికారులను నిలదీశారు.వెంటనే లాల్ కోట రైతులకు గన్ని బ్యాగులు సరిపడా అందించాలని అధికారులను కోరారు.15 రోజులుగా ధాన్యం కొనుగోలు జరగకపోవడంపై ప్రభాతవార్త చైర్మన్‌ను ప్రశ్నించగా గన్ని బ్యాగుల కొరత వాస్తవమేనని బుధవారం రోజు అందుబాటులో గన్ని బస్తాలను ఉంచుతామని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఆయన తెలిపారు.మండల కేంద్రంలో రెండు రోజులుగా ధాన్యం తూకాలు జరగకపోవడంతో సాయంత్రం అవ్వగానే ఆకాశం వైపు మబ్బులు తోపాటు ఈదురు గాళ్ళకు రైతన్న ఆందోళన చెందుతున్నాడు.వెంటనే మిగతా వరి ధాన్యాన్ని తూకాలు వేయాలని రైతులు కోరుతున్నారు .కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగుల కొరతసమస్యను ప్రభుత్వం వెంటనే తీర్చి ధాన్యం తూకాలు వెయ్యాలని రైతులు కోరుతున్నారు.

## వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రాస్తారోకో

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ప్రకారంగా మట్టి ఉందని, తాలు ఉందని, రైస్ మిల్లర్స్ తిరస్కరిస్తున్నారని రైస్ మిల్లు వారి యొక్క సాకు వ్యవహారాన్ని రైతులపై రుద్ది అదనపు తూకం చేయించుకోవాలని రైస్ మిల్లర్స్, ఉన్నతాధికారులు రైతులను దోపిడి చేయాలని పన్నాగం వేసి మరియు ఇతర కారణాలు చెప్పి కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పాలు చేయడం జరిగింది. ఆయన అన్నారు వరి తాలు మిషన్ ను రోడ్డుపై పెట్టి గతంలో మాదిరిగానే రైతుల నుంచి వరి కొనుగోలును ఎలాంటి అదనపు నిబంధనలు పెట్టకుండా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రోడ్డుపై ఆందోళన చేయడం జరిగింది. దీనికి స్పందించిన వీపనగండ్ల మండల తహశీల్దార్ రైతులతో చర్చించి రైతుల యొక్క డిమాండ్స్ తో కూడుకున్న వినతి పత్రాన్ని తీసుకుని, పై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేసి, బుధవారం ఐకెపి కేంద్రాల ద్వారా తిరిగి కొనుగోలు చేసే విధంగా ప్రయత్నిస్తున్నానని చెప్పగా వారి వాగ్దానం ప్రకారంగా రైతులు తమ ఆందోళనను విరమింప చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ఎం ఆంజనేయులు, కె భాస్కర్ రెడ్డి, ఏ మోహన్ రెడ్డి, ఏ సత్యనారాయణ రెడ్డి ,బి చిన్న బిచ్చారెడ్డి ,ముంత పరమేష్, గుంటి నరసింహ, గుంటి మహేష్, వసంత వెంకటేశ్వర్లు, ఈర్ల ఈశ్వరయ్య ,మహబూబ్ పాషా, రమణయ్య, రైతులు పాల్గొనడం జరిగింది.

## పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి ..

**మంత్రి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్, ఎమ్మెల్యే**

**చిన్న చింతకుంట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** భూభారతి చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండలంలోని అమ్మాపూర్ గ్రామ శివారు లోని శ్రీ కురుమూర్తి దేవస్థానం వద్ద బుధవారం నిర్వహించే భూ భారతి అర్‌ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సుకు రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నందున శ్రీ కురుమూర్తి దేవస్థానం వద్ద భూ భారతి అవగాహన సదస్సు నిర్వహణ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,దేవరకద్ర నియోజకవర్గం శాసన సభ్యులు జి.మధు సూధన్ రెడ్డి తో కలిసి పర్యవేక్షించారు. కురుమూర్తి దేవస్థానం వద్ద నిర్వహించే భూభారతి అవగాహన సదస్సుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. భూభారతి అవగాహన సదస్సుకు స్టేజి సెట్టింగ్ ,సౌండ్ సిస్టం,పారిశుధ్యం ఏర్పాట్లపై కలెక్టర్ అధికారులతో చర్చించి సూచనలు చేశారు. హెలిపాడ్‌ను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అర్‌డిఓ నవీన్, డిఆర్‌డిఓ నర్సింహులు,డిపిఓ పార్థ సారథి, ఆర్‌బి ఈఈ దేశ్యా నాయక్, డిపిఅర్‌ఓ శ్రీనివాస్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఇస్రా నాయక్, తహసిల్దారు ఎల్లన్న ,ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పౌరాణిక కళాకారులను ఆదుకోవాలి

**జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉమామహేశ్వర్,గంగయ్య**

**చిన్నంబావి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** రాష్ట్రం లో పౌరాణిక రంగస్థల కళాకారులకు ప్రభుత్వం అండగా నిలవాలని, ఆ కుటుంబాలకు ప్రభుత్వం సంక్షేమాన్ని కల్పించాలని పౌరాణిక రంగస్థల కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి చెనమోని గంగయ్య ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వనపర్తిజిల్లా స్థాయి పౌరాణిక కళాకారుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి చెనమోని గంగయ్య అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. అర్హులైన కళాకారులకు ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ పరంగా గుర్తింపు ఇవ్వాలని, కళాకారులకు గ్రామాలలో ఇందిరమ్మ గృహాలు, ఇంటి స్థలాలు సహితం మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను ప్రోత్సహించి, తెలుగు రాష్ట్రాల్లో పౌరాణిక కలలను కాపాడవలసిన బాధ్యత ఉందని అన్నారు. టూరిజం సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కళాకారుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారిని ఆదుకోవాలని కోరారు.కార్యక్రమంలో పద్మాగౌడ్, జిల్లా కోశాధికారి వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, తెలుగు బిచ్చన్న, కృష్ణారెడ్డి, జింకల బిచ్చన్న, చిన్న గంగయ్య, కాంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కళాకారులు

## ఫార్మసిస్ట్ హోదాలో కొత్త జీవోతో హర్షం

**కల్వకుర్తి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:**తెలంగాణ ప్రభుత్వం ఫార్మసిస్టుల పట్ల నూతనంగా తీసుకొచ్చిన జీఓ నిర్ణయాన్ని స్వాగతిస్తూ కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ శివరాం ఫార్మసిస్టులకు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రేడ్ 1 ఫార్మసిస్ట్, గ్రేడ్ 2 ఫార్మసిస్ట్ అని పిలువబడుతుండే వారని అయితే జీఓ ఎంఎస్ నెం.71 తేది 25-04-25 ప్రకారం ప్రభుత్వ ఉత్తర్వులలో గ్రేడ్ 1 ఫార్మసిస్టులను సీనియర్ ఫార్మసీ ఆఫీసర్స్, గ్రేడ్-2 ఫార్మసిస్టులను ఫార్మసీ ఆఫీసర్లుగా పేర్కొనడం ఎంతో సంతోషించ దగ్గ విషయమని, ఆస్పత్రిలో పనిచేసే సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ మైకేల్ మనోహర్ మరియు ఫార్మసీ ఆఫీసర్స్ కవిత, కావ్యలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు యశోద, పాండురంగ, ఉదయ్, విజయకుమార్, శిరీష మరియు నర్సింగ్ సూపర్డెంట్ శిరోమణి, నర్సింగ్ సీనియర్ ఆఫీసర్లు , నర్సింగ్ ఆఫీసర్లు, ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.


ఫార్మసిస్ట్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

## దేవాలయ భూములను కాపాడాలని వినతి

**కల్వకుర్తి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలం రఘుపతి పేట రామగిరి దేవాలయ భూములను కాపాడాలని దేవాదయ శాఖ అడిషనల్ కమిషనర్ కృష్ణవేణికి మంగళవారం రఘుపతి పేట గ్రామస్తులు,బిజెపినాయకులు వినతి పత్రం అందించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ భూములకు 540 ఎకరాలు సంబంధించిన భూములలోని 100 ఎకరాలకు పైగా ఉన్నగుట్టను కొంతమంది కాంట్రాక్టర్ ఇష్ట రీతిన మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని,దేవాలయ భూములను కాపాడాలని, మట్టిని అక్రమంగా తవ్విన కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం ఇచ్చిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు నరేష్ గౌడ్, మాజీ టౌన్ ప్రెసిడెంట్ బోడ నరసింహ, పిఎ సిఎస్ వైస్ చైర్మన్ శ్యామ్ సుందర్, రఘుపతి పేట గ్రామస్తులు మల్లికార్జున్ రెడ్డి, వినయ రెడ్డి,రమేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ మండల సమావేశం

**శ్రీరంగాపూర్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో శ్రీరంగాపూర్ మండల బిజెపి అధ్యక్షుడు విష్ణువర్ధన్ నాయుడు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరి గింది. కార్యక్రమానికి నూతనంగా నియమించ బడ్డ భారతీయ జనతా పార్టీ మండల ఇన్చార్జి ఎం.రాఘవేందర్ గౌడ్ ముఖ్య అతిథిగా రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయి నుండి బలోపే తం చేయాలని చెప్పడం జరిగింది. అధికారంలోకి కాంగ్రెస్ వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను సక్రమంగా నిర్వహించలేదని చెప్పడం జరిగింది. స్థానిక సంస్థల పరిపాలన కాలం ముగిసిన ఇంతవరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించని ప్రభుత్వం వెంటనే ఎలక్షన్స్ నిర్వహించి గ్రామాలని అభివృద్ధి చేయాలని పేర్కొనడం జరిగింది. అన్ని గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని తీసుకుని రైతుల అకౌంట్లో వెంటనే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాముడు, జానీ, శివ, రాజేష్, ఎల్ల స్వామి, నరేష్,కావలి రాము, ఉపేందర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బిజెపి అధ్యక్షుడు విష్ణువర్ధన్ నాయుడు

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం : జిల్లా కలెక్టర్

**అయిజ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** భూ సమస్యలపై రెండు అంచెల అప్పీల్ అవకాశం కల్పిస్తూ, సమగ్ర భూ పరిష్కారానికి భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. మంగళవారం అయిజ మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం 2025 అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రూపొందించిన భూభారతి (ఆర్ ఓ ఆర్) చట్టం 2025, సమగ్ర అంశాలతో ఏప్రిల్ 14న ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ధరణీ స్థానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదన్నారు. భూ భారతి చట్టంలో 23 సెక్షన్లు ,18 నిబంధనలున్నాయని తెలిపారు. ధరణి వ్యవస్థలో కేవలం వ్యవసాయ భూములే నమోదు అవుతుండగా, భూ భారతి వ్యవస్థలో వ్యవసాయ, వ్యవసాయేతర భూములు రెండు కూడా నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. భూ భారతి చట్టంలో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చుని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే,పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని తెలిపారు. 2014 జూన్ 2 కంటే ముందు సాదా బైనామా ద్వారా భూమి కొనుగోలు చేసిన రైతుల దరఖాస్తులపై ఆర్డీఓలు విచారణ చేసి, అర్హత గల వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేస్తారని తెలిపారు. వారసత్వ భూముల మార్పిడికి ముందు కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేసే విధానం అమల్లోకి వచ్చినట్లు తెలిపారు. లైసెన్స్ సర్వేయర్లను నియమించి భూమి వివాదాలను సర్వే చేసి, మ్యాపులతో పట్టా పాస్ పుస్తకాల్లో చేర్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ధరణి వ్యవస్థలో భూ సమస్యలపై నేరుగా సివిల్ కోర్టుకే వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు భూభారతి చట్టంలో అధికారుల ఉత్తర్వులపై అసంతృప్తి ఉంటే తహశీల్దార్ నుంచి ఆర్డీఓ, ఆ తర్వాత కలెక్టర్ వరకు అప్పీల్ చేసుకునే అవకాశాన్ని కల్పించిందని తెలిపారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు తహశీల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. గతంలో ధరణిలో 6500 అప్లికేషన్లు వచ్చినప్పటికీ, వాటిలో చాలావరకూ పరిష్కరించబడినవి, ఇప్పుడు కొత్త చట్టం ద్వారా అన్ని భూ సమస్యలు చట్టం ప్రకారం త్వరగా పరిష్కారం అవుతాయని తెలిపారు. భూ వివాదాలను తగ్గించేందుకు ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించనుందని తెలిపారు. రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి మీ సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకుంటే, చట్టం ప్రకారం చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని, అధికారిలపై బాధ్యతలు అప్పగించడం ద్వారా నిర్దేశిత సమయంలో సేవలు అందిస్తామని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు జిల్లా స్థాయిలోనే వేగంగా పరిష్కారమవుతాయని, రైతులు ఈ చట్టంపై అవగాహన కలిగి దీన్ని సమర్థంగా ఉపయోగించుకుని ప్రయోజనం పొందాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీఓ శ్రీనివాసరావు, అయిజ తహశీల్దార్ జ్యోతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనువాసులు, అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడప్ప, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కుమార్, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ మధుసూదన్, మండల వ్యవసాయాధికారి జనార్ధన్, వివిధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# గడపగడపకు జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ నినాదం

**కష్టకాలంలో పార్టీకి పనిచేసిన వారికే ప్రాధాన్యత : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** గాంధీ అహింసవాదాన్ని అంబేద్కర్ ఆశయ సాధనను.. రాజ్యాంగ పీఠికను పరిరక్షించుకునే అవసరం ఎంతైనా ఉందని భావించి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని ఆర్ జి గార్డెన్లో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పార్లమెంట్ సాక్షిగా జై భీమ్ అన్న పదాన్ని అవమానపరుస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూన్నమని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భావించిన కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. రాష్ట్ర సమన్వయ కర్త కీర్తిశేషులు గద్దర్ కుమార్తె వెన్నెలమ్మ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు.కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికే ప్రాధాన్యత ఉంటుందని ఎవరు ఎలాంటి నిరాశ నిస్పృహలకు లోను కాకూడదని అన్నారు. విద్యాపరంగా, వైద్యం పరంగా, సాగునీటిపరంగా, తాగునీటిపరంగా, వ్యవసాయపరంగా రుణమాఫీ, రైతు భరోసా, రైతు బోనస్, రోడ్ల నిర్మాణం పరంగా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు లాంటి అనేక పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.ధరణి పోర్టల్తో అందిన కాడికి భూ కబ్జాలు చేశారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంతో ప్రతి రైతు సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.వనపర్తి నియోజకవర్గంలో ఒకేరోజు 1000 కోట్ల పనులకు గౌరవనీయ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టామని మరికొద్ది రోజుల్లోనే మరో వెయ్యి కోట్ల రూపాయల అభివృద్ధి పనులను నియోజకవర్గానికి తీసుకురాబోతున్నామని తెలిపారు.నిరుపేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు పనిచేస్తుందని రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాలని ఆయన కోరారు. అనంతరం సభ ప్రాంగణం నుంచి భగీరథ చౌరస్తా మీదుగా వివేకానంద చౌరస్తా మీదుగా రాజీవ్ గాంధీ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు వారు జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం భారీ ర్యాలీని నిర్వహించారు.

ఈ కార్యక్ర మంలో టిపిసిసి అధికార ప్రతినిధి కేశం నాగరాజు ,జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమ సమన్వయకర్త వెన్నెలమ్మ,జాన్ మొ హమ్మద్ నసీర్, సంజీవ్ ముదిరాజ్ , గౌరీ సతీష్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, ఎస్టీసె ల్ జిల్లా అధ్యక్షుడు వాల్యా నాయక్, జిల్లా దిశా కమిటీ సభ్యులు శంకర్ నాయక్, ధనలక్ష్మి, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సి పల్ చైర్మన్ పుట్టపాక మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దేవన్న యాదవ్, సేవాదల్ జిల్లా అధ్యక్షుడు జానకి రాముడు, మాజీ జిల్లా కార్యదర్శి తిరుపతయ్య అన్ని మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి

# గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేస్తాం..

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం : డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** జిల్లాలో బూత్ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీని పటిష్టం చేస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు సమావేశం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్‌తో కలిసి మీడియాతో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం తరువాత స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీని విజయం వైపు నడిపించేందుకు గ్రామస్థాయిలో బూత్ కమిటీల నుండి జిల్లా కమిటీ వరకు సమావేశ నిర్వహిస్తూ కమిటీలను పునర్ నిర్మిస్తూ బలోపేతం చేసేందుకు ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మీద ప్రజా ప్రభుత్వంలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. నియోజకవర్గ స్థాయి మండల స్థాయిలో కూడా సమావేశాలు పెట్టి లోకల్ బాడీ ఎన్నికలకు కార్యకర్తలను సిద్ధం చేస్తామని తెలిపారు. అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా పార్టీ పరిస్థితిపై సాంబయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన తరువాత ధన బలంతో వరంగల్లు ప్రజలను సమీకరించి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం తప్ప కెసిఆర్ 10 సంవత్సరాలలో ప్రజలకు ఏమి చేశారో చెప్పలేకపోయారని విమర్శించారు. కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదు, విద్యార్థులకు కాస్మోటిక్ మిస్ ఛార్జీలు ఎందుకు పెంచలేదు, ఎస్సీ వర్గీకరణ ఎందుకు చేయలేదు ,కుల గణాంకన ఎందుకు చేపట్టలేదు ప్రజలకు వివరించి ఉంటే కొంతైనా ఆయనపై సానుభూతి వస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు, ఉచిత కరెంటు ఇచ్చినందుకు రైతు రుణమాఫీ చేసినందుకు కుల గణన చేపట్టినందుకు ఎందుకు కేసీఆర్ బాధపడుతున్నారో ఈ రాష్ట్ర ప్రజలకు వివరించవలసిన బాధ్యత ఆయనపై ఉందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, సాయిబాబా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

## రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ పాలక సంస్థ పరిధిలోని 23వ వార్డులో జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా 23వ వార్డు జై బాపు, జై భీం, జై సంవిధాన్ ఇంచార్జి మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ అజ్మత్ అలీ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని ఇది బడుగు బలహీన వర్గాల హక్కులను హరించడమే అని ఆయన మండిపడ్డారు. దేశంలో సమస్యలే లేవు అన్నట్లు బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి హాని కలిగించే విధంగా వ్యవహరించడం భావ్యం కాదని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో 23 వార్డు ఇంచార్జి అజ్మత్ అలీ కాంగ్రెస్ నాయకులు ఎల్లంగారి భరత్ కుమార్, నరేష్ బాబు, ముక్రం, ఫహీం, ఏర్పుల నాగరాజు, జహిర్, అబ్దుల్ హాక్, తాహేర్, షకీల్, అక్బర్, రాఘవేందర్, అనిత, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## నాట్య ప్రదర్శనకు ప్రశంసల జల్లు

**మక్తల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** హైదరాబాదులోని అష్టలక్ష్మి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా మక్తల్ పట్టణానికి చెందిన ఆధ్యా నృత్యాలయ అకాడమీ ఆధ్వర్యంలో ఇచ్చిన భరతనాట్య ప్రదర్శనకు నిర్వాహకులు, ఆహుతుల నుంచి ప్రత్యేక ప్రశంసల జల్లు కురిసింది. పురాణ ఇతిహాసాల విశిష్టతను తెలిపే విధంగా ఇచ్చిన నృత్య ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకున్నది. దీంతో హారతి జోషి ఆధ్వర్యంలోని నృత్య బృందానికి ప్రశంసా పత్రం అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కళాకారులు సాయి, సప్తశ్రీ, కృతి, మనస్విని, హాసిని, ధరణి, అనూహ్య, ప్రణవి,మాళవిక, రంజిత్ రెడ్డి, మానస, స్వాతి, అలేఖ్య, భాగ్య, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యం కాపాడుటలో స్వచ్ఛంద సంస్థలు,ఉద్యోగస్తులు

**- 65 మంది మహిళలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు. - రక్తదాతల నుండి 15 యూనిట్ల రక్తం సేకరణ..**

**- ఆర్యవైశ్య ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆకుతోట మధుమోహన్...**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:**ఆర్యవైశ్య ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ పుల్లారెడ్డి ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన వారి రక్తం మరొకరికి ప్రాణం పోస్తుందని, అత్యవసర సమయంలో రక్తం అందజేయడం మహా పుణ్యకార్యమన్నారు. రక్తదాన శిబిరంలో 15 మంది నుండి 15 యూనిట్ల రక్తాన్ని సేకరించి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి అందజేశారు. సామాజిక సేవా తత్పరత కలిగి ఉండి ప్రజా ఆరోగ్యం కాపాడుటలో స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగస్తులు, ఇతరులు సహకరించాలని ఆయన సూచించారు. మహిళలకు నిర్వహించే ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని డాక్టర్ ఎం.పుల్లారెడ్డి ప్రారంభించారు.ప్రతి ఒక్కరి ఆరోగ్యం కాపాడుటలో, వ్యక్తిగతంగా తరచుగా వైద్యులు సూచనలు సలహాలు పొందాలని, వారు సూచించిన పరీక్షలు చేసుకోవడం ఎంతైనా అవసరం అని అన్నారు. 65 మంది మహిళలకు ప్రత్యేకంగా స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ హరిప్రియ ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గోవర్ధన్, జిల్లా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుతోట సాయిబాబు, ఆర్యవైశ్య ఉద్యోగుల సంఘ అధ్యక్షులు మధుమోహన్, కార్యదర్శి కండె సాయి శంకర్, సభ్యులు శ్రీధర్, రాఘవేంద్ర స్వామి, రాజేష్, కోట్ర బాలాజీ, మిడిదొడ్డి రాజేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న దృశ్యం

## టోల్‌గేట్ పేరు మార్చాలని రాస్తారోకో

**మక్తల్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** మక్తల్ మండలంలోని కాచ్‌వార్, టేకులపల్లి గ్రామాల మధ్య 167వ జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన టోల్‌గేట్ పేరు మార్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం టేకులపల్లి గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా టోల్‌గేట్ వద్ద జాతీయ రహదారిపై వారు రాస్తారోకో చేపట్టారు. టోల్‌గేట్ ఏర్పాటు చేసిన ప్రాంతంలోని భూములు టేకులపల్లి శివారులో ఉన్నప్పటికీ అధికారులు టోల్‌గేట్‌కు కాచ్‌వార్ పేరు పెట్టడం సరికాదని గ్రామస్తులు అన్నారు. తక్షణమే కాచ్‌వార్ బదులు టేకులపల్లి టోల్ గేట్ గా పేరు మార్చాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ సతీష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు.

# వక్ఫ్ సవరణ చట్టంతో నిరుపేద ముస్లింలకు న్యాయం

**ఇటిక్యాల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన వక్ఫ్ సవరణ చట్టంతో నిరుపేద పేద ముస్లింలకు న్యాయం చేకూరుతుందని బిజెపి పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సాతర్ల గ్రామంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్లా అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి జోగులాంబ గద్వాల బిజెపి పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వంలో పార్లమెంట్‌లో వక్ఫ్ చట్టం బిల్లు ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత కలిగిందని ఈ వక్ఫ్ చట్టం వల్ల పేద ముస్లింలకు మేలు జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ బిల్లుతో ఇప్పుడు సామాజిక న్యాయం ముస్లింలకు జరుగుతుందని ప్రతి పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వక్ఫ్ చట్టం ఏర్పాటు లక్ష్యం వందల ఏళ్ళు గడిచినా నెరవేరలేదని ఈ బిల్లుకు చట్ట సవరణ చేయడంతో భవిష్యత్ లో సామాజికంగా ముస్లిం సమాజానికి ఆర్థికంగా లబ్ధిచేకూరుతుందని కాని ఈ ఆస్తుల వల్ల ఏ ఒక్క పేద ముస్లింలకు న్యాయం జరగలేదని కొందరు ముస్లిం పెద్దల కబంద హస్తాల్లో బంధీ అయిపొయిందని నిరుపేద ముస్లింలకు న్యాయం చేస్తాం అంటుంటే కాంగ్రెస్ తో కలిపి ధర్నాలు చేస్తున్నారని వక్ఫ్ పేరుతో అవినీతి జరుగుతుండగా అమాయకులు నష్టపోతున్నారని గ్రహించి కేంద్రం దృష్టికి రావడం వల్లే సవరణలు జరిగాయని 2018 రిపోర్ట్ ప్రకారం ఈ దేశంలో 8 లక్షల ఎకరాలు భూములు వక్ఫ్ ఆస్తులున్నట్లు తేలిందన్నారు. కశ్మీర్ పెహల్గామ్ ఘటనను భారతీయులుగా మనందరం ముక్త కంఠంతో ఖండించాలని ఐకమత్యంతో ఉండి ఉగ్రవాదాన్ని రూపుమాపాలన్నారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ సవరణ కమిటీ బీజేపీ జిల్లా కన్వీనర్ నాగేశ్వరరెడ్డి, సంజీవరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, నాగరాజు, నర్సింహులు లక్ష్మణ్‌గౌడ్, అచ్చుతారెడ్డి, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

## తాలు లేకుండా ఉంటేనే వడ్లు కొంటాం

**పెబ్బేరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు తమ పంటను పెబ్బేరు మార్కెట్ యార్డులో ఆరబోసుకున్నారు. వారం రోజులు అవుతున్నా కొనుగోలు కేంద్రం నిర్వాహకులు వడ్లను కొనడం లేదని, తేమ శాతం ప్రభుత్వం చూపించిన విధంగా ఉన్నా పట్టించుకోవడం లేదని మంగళవారం పెబ్బేరు మార్కెట్ యార్డు వద్ద రైతులు ఆందోళన చేశారు. ఇతర గ్రామాల నుంచి రైతులు ధాన్యం తీసుకొస్తుండటంతో వడ్లు ఆరబోసుకునేందుకు స్థలం లేక స్థానిక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అక్కడికి వచ్చిన సింగిల్ విండో ఛైర్మన్ కోదండరామిరెడ్డిని రైతులు ప్రశ్నించారు. జిల్లాలోని దాదాపు రెండు, మూడు కొనుగోలు కేంద్రాల వడ్లు ఒకే రైస్ మిల్‌కు పంపాలని అధికారులు సూచించారు. దీంతో మిల్లుకు వచ్చే సరుకు తాలు లేకుండా, ఒట్టిగా ఉంటేనే తీసుకుంటామని చెప్పడంతో సింగిల్ విండో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు వడ్లను కొనడంలేదని కోదండరామిరెడ్డి రైతులకు చెప్పారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలి
-ఎఐసిసి నాయకులు, ఎంపి విశ్వనాథన్


ఎఐసిసి నాయకులు, ఎంపి విశ్వనాథన్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**సిద్దిపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:**
కష్టకాలంలో పార్టీని నమ్ముకొని పనిచేసిన వారికే నామినేటెడ్ పోస్టులు దక్కుతాయని ఎఐసిసి నాయకులు, ఎంపి విశ్వనాథన్ అన్నారు. హైదారాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తున్న క్రమంలో మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ క్యాంపు కార్యాలయం వచ్చారు. ఈసందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) ఆధ్వర్యంలో పార్టీశ్రేణులు ఘన స్వాగతంపలికారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో విశ్వనాథన్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా విశ్వనాథన్ మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. మాజీ సిఎం కెసిఆర్ కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న తప్పుడు ఆరోపణలను పార్టీశ్రేణులు ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిననాటి నుంచి నేటి వరకు ఆరు గ్యారెంటీల అమలుతోపాటు అనేక సంక్షేమపథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా కృషి చేయాలన్నారు. పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జిగా పూజల హరికృష్ణ బాగాపనిచేస్తున్నారని కితాబిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంప మహేందర్‌రావు, పూజల గోపికృష్ణ, ఎల్లం యాదవ్, యాదగిరి, వహీద్‌ఖాన్, సాంబమూర్తి, కలీం, సతీష్ పాల్గొన్నారు.

## మేడే గోడపత్రిక ఆవిష్కరణ



మేడే కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఏఐటియుసి నాయకులు

**రామచంద్రాపురం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**
మే 1న నిర్వహించే మేడేను పురస్కరించుకుని బిహెచ్ఈఎల్ టౌన్‌షిప్ ఏఐటియుసి యూనియన్ కార్యాలయంలో మంగళవారం మేడే గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ కార్మికులకు, ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్రమోడీకి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. మే 20న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాల్సిన అవసరం కార్మి కులు, ప్రజలపై ఉందని గుర్తుచేశారు. నింగికంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో, జిఎస్టీ పన్నులతో సామాన్య మానవుల నడ్డి విరుస్తున్నారని ప్రధానమంత్రిపై మండిపడ్డారు. మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నీరుడు సాయిలు, జిల్లా సహాయకార్యదర్శి ప్రవీణ్, రవి, భగత్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జైలుకే
-ఎస్ఐ వెంకట్‌రెడ్డి హెచ్చరిక


వాహనచోదకుడికి బ్రీత్ అనాలసిస్ చేస్తున్న ఎస్ఐ వెంకట్‌రెడ్డి

**సిర్గాపూర్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**
మద్యం సేవించి వాహనాలు తోలితే జైలు ఊచలు లెక్కపెట్టక తప్పదని ఎస్సై వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం మండలపరిధిలోని శివాజీ చౌక్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. అటుగా వెళుతున్న వాహన చోదకులకు బ్రీత్ అనాలసిస్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యంసేవించి వాహనాలుతోలితే ప్రమాదాలుజరిగే అవకాశాలు ఉంటాయని, ప్రమాదంలో తమతోపాటు ఎదురుగా వచ్చే వాహన చోదకులు ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఉంటుందని, ఫలితంగా కుటుంబాలు రోడ్డు పాలవుతాయని గుర్తుచేశారు. మద్యంసేవించి వాహనాలు తోలకూడదని, రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని వాహన చోదకులకు ఎస్ఐ హితవు పలికారు.

## జాతీయ రహదారి అలైన్‌మెంట్ మార్పునకు అంగీకారం
-ఎంపి రఘునందన్‌రావు కృషితో భూములుకోల్పోతున్న రైతులకు ఊరట


జాతీయ రహదారులశాఖ కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
సూర్యపేట-సిద్దిపేట మీదుగా సిరిసిల్లకు వెళ్లే 365 బి జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి భూములు కోల్పోతున్న రైతులకు ఊరటనిచ్చే పరిణామం చోటుచేసుకుంది. ఈరహదారి ప్రాజెక్టు వలన పలు గ్రామాల్లో రైతులు విలువైన సాగుభూములు కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో రైతులతరపున మెదక్‌ఎంపి మాధవనేని రఘునందన్‌రావు చొరవతీసుకొని రైతుల ప్రతినిధిబృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి జాతీయ రహదారులశాఖ కార్యదర్శి ఉమాశంకర్‌కు వినతిపత్రం సమర్పించారు. దుద్దెడ, ఎన్సాన్‌పల్లి, మర్పడ్గ, బూర్గుపల్లి, ఖమ్మంపల్లి, తకడ్కపల్లి, చిన్నగుండవెల్లి, పుల్లూరు, మల్యాల గ్రామాల్లో రైతులు కోల్పోతున్న భూముల వివరాలను అధికారికి వివరించారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు కాలువల నిర్మాణంకోసం ఇప్పటికే భూములనుకోల్పోయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారికి వివరించారు. రైతుల భూములకు నష్టం లేకుండా రాజీవ్ రహదారి, సిద్దిపేట ఔటర్ రింగ్ రోడ్డుతో అనుసంధానం చేసే మార్గాన్ని ప్రతిపాదించారు. ప్రస్తుతం జరుగుతున్న భూ సర్వేను తాత్కాలికంగా నిలిపి వేసి కొత్త అలైన్‌మెంట్ ప్రతిపాదిస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులకు ఊరట లభించింది. రైతుల పక్షణ న్యాయం జరగానికి కృషి చేసిన ఎంపి రఘునందన్‌రావుకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, నాయకులు చింత సంతోష్ తదితరులు ఉన్నారు.

# మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నీట్ సెంటర్


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ అర్బన్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**
మే 4న జరగనున్న నీట్ (ఎన్‌టిఎ-నీట్) పరీక్షకు సంబంధించి జిల్లాలో అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తయ్యేలా చూడాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ వీడియోకాన్ఫరెన్స్ హాల్‌నందు జరిగిన సమీక్షాసమావేశంలో అదనపుకలెక్టర్ నగేష్‌తోపాటు రెవెన్యూ, పోస్టల్, ఎలక్ట్రిసిటీ, పోలీస్, విద్య,వైద్య శాఖ అధికారులు, పలువురు ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ, మెదక్ జిల్లా హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నీట్ పరీక్ష సెంటర్ కేటాయించడం జరిగిందని 487మంది పరీక్షకు హాజరవుతారని తెలిపారు. మే4వతేదీ మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షాకేంద్రాల్లో త్రాగునీరు, నిరంతర విద్యుత్, శానిటేషన్, తరగతి గదుల శుభ్రత, బెంచీలు, బస్ సదుపాయం వంటి మౌలిక సదుపాయాలన్నీ ఈనెల 30వ తేదీ లోపు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షాసమావేశంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, యుజిసినీట్ సిటీ కోఆర్డినేటర్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ కె.హుస్సేన్, జిల్లా విద్యా శాఖ అధికారి రాధాకిషన్, డిఎస్పీ ప్రసన్నకుమార్ ఇతర అధికారులు, ప్రిన్సిపల్స్ హాజరయ్యారు.

## ఘనంగా రేణుకా ఎల్లమ్మ వార్షికోత్సవ వేడుకలు


రేణుకాఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

**మర్కుక్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని దామరకుంటగ్రామంలో శ్రీరేణుకా ఎల్లమ్మతల్లి వార్షికోత్సవ వేడుకలను గౌడసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం శ్రీరేణుకాఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రేణుకా ఎల్లమ్మ అనుగ్రహంతో ప్రజలందరూ బాగుండాలని కోరారు. అమ్మవారి వార్షికోత్సవానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అమ్మవారి దీవెనలు ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో గౌడసంఘం అధ్యక్షుడు గుండ్లపల్లి ఎల్లాగౌడ్, సభ్యులు బొల్లపల్లి చంద్రంగౌడ్, ప్రవీణ్‌గౌడ్, కిషన్‌గౌడ్, రవిగౌడ్, కిష్టాగౌడ్, నర్సాగౌడ్, కుమార్‌గౌడ్, రమేష్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, నరేష్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, కుమార్‌గౌడ్, అశోక్‌గౌడ్, నర్సింలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులను పరిశీలించిన తహసీల్దార్


దిగుబడి అయిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ రమ్యశ్రీ

**నిజాంపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**
నిజాంపేట మండలంలోని పలు రైస్ మిల్లులను మంగళవారం నిజాంపేట తహసీల్దార్ రమ్యశ్రీ పరిశీలించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ రైస్‌మిల్ యజమానులు రైతులు తరలించే ధాన్యానికి రిజిస్టర్ లో పొందుపరచాలని, రైతులు రైస్‌మిల్లులకు తరలించే ధాన్యాన్ని తేమశాతం లేకుండా తీసుకురావాలని అదేవిధంగా రైతులందరూ ప్రభుత్వం కేటాయించిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ ధర పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రీతి, సిబ్బంది రాజలింగం పాల్గొన్నారు.

## మెగాహెల్త్ క్యాంప్ విజయవంతం

**రామాయంపేట మున్సిపాలిటీ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**
రెడ్‌క్రాస్ మల్లారెడ్డి ఆసుపత్రి నిర్వహణలో..రామాయంపేట మండల పరిధి కాట్రియాలలో మంగళవారం నిర్వహించిన ఉచిత ఆరోగ్యశిబిరం విజయవంతమైంది. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ, సూరారం మల్లారెడ్డి ఆసుపత్రి నిర్వహణలో చేపట్టిన శిబిరంలో 260 మందికి ఉచిత పరీక్షలుచేశారు. ప్రత్యేక వైద్యులు చేరుకొని ఈసిజి, బిపి, షుగర్ పరీక్షలతోపాటు, మందులను పంపిణీచేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, ఎంపిడివో షాజీలొద్దిన్, రామాయంపేట మాజీ కౌన్సిలర్లు దేమె యాదగిరి, సుందర్‌సింగ్, చిలుక గంగాధర్, కాట్రియాల మాజీ సర్పంచ్ మైలారం శ్యాములు, బిఆర్ఎస్ నాయకులు శ్యామ్‌రెడ్డి, రాజేందర్‌గుప్తాలతోపాటు రెడ్‌క్రాస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు చంద్రబోస్, మద్దెల సత్యం, డీలర్ శ్రీనుతో పాటు మల్లారెడ్డి ఆసుపత్రి హెల్త్ క్యాంపు నిర్వాహకులు రవిశంకర్ తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలంటూ రైతుల ధర్నా


రోడ్డుపై ధర్నా చేస్తున్న రైతులు

**వెల్దుర్తి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**
వెల్దుర్తి మండలంలోని ఉప్పు లింగాపూర్ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు కానీ ధాన్యం సేకరించడంలేదని రైతులు ఆగ్రహానికి గురై మంగళవారం మెదక్. వెల్దుర్తి ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. రైతులు ఆరుకాలంకష్టించి పండించిన వరి ఎండకు ఎండుతూ వానలకు తడుస్తూ రైతుల పాలిట అప్పులకుప్పలుగా ఉన్నాయని అందుకు అధికారులు ఎంతో ఆదరాబాదరగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు కానీ అందులో ధాన్యాన్ని సేకరించడంలేదని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని త్వరగా సేకరించి రైతులను ఆదుకోవాలని అన్నారు. అకాలవర్షాలతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అయినప్పటికీ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకు వచ్చినప్పటికీ అధికారుల నిరక్ష ్యం వల్ల ధాన్యం అక్కడే ఉంటుందని రైతులు వాపోయారు. ప్రభుత్వం అధికారులు స్పందించి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఉపాధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్


ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**ఝరాసంగం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన ఝరాసంగంలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను మంగళవారం అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఉపాధి కూలీలతో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ రోజుకు 3వందల రూపాయల కూలీ వచ్చేలా మెజర్‌మెంట్ ఇవ్వాలని సూచించారు. వేసవి మండుటెండలను దృష్టిలో పెట్టుకుని ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందచేయాలని ఎంపిడిఓ సుధాకర్‌కు సూచించారు. తమకు కూలీపనులు చేసినా సమయానికి కూలీడబ్బులు అందడంలేదని ఉపాధికూలీలు అదనపుకలెక్టర్ దృష్టికి తీసుకుపోగా సమయానికి కూలీడబ్బులు బ్యాంక్ ఖాతాల్లో క్రెడిట్ అయ్యేలా చేస్తానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, ఉపాధికూలీలు పాల్గొన్నారు.

## రాష్ట్ర రిసోర్స్ పర్సన్‌లుగా ఉపాధ్యాయుల ఎంపిక

**మర్కుక్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**
రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు వేసవిసెలవుల్లో శిక్షణ ఇచ్చేందుకుగాను 152 మంది సబ్జెక్టు రాష్ట్ర రిసోర్స్‌పర్సన్‌లుగా పాఠశాల విద్యాశాఖ ఉపాధ్యాయులను ఎంపిక చేసింది. మొత్తం 641మంది దరఖాస్తు చేసుకోగా ఆదివారం జరిగిన ఇంటర్వ్యూలలో 393మంది హాజరయ్యారు. మర్కుక్ మండలం నుండి ఇద్దరు రాష్ట్ర రిసోర్స్‌పర్సన్‌లుగా ఎంపికైనట్లు మండల విద్యాధికారి వెంకటరాములు తెలిపారు. దామరకుంట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు చిన్నబ్రహ్మయ్య, ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఓంకార్ రాధాకృష్ణ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు రాష్ట్ర రిసోర్స్ పర్సన్స్‌గా ఎంపికైన సందర్భంగా వారిని అభినందించారు.

# కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటాం
-మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

**మెదక్ అర్బన్, 29, ఏప్రిల్, ప్రభాతవార్త:**
కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటూ కాపాడుకుంటుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు తెలిపారు. మెదక్ జిల్లాకేంద్రంలో స్థానికసంస్థల ఎన్నికల పరిశీలకులు ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ సాయికుమార్, జాతీయ యువజన మాజీ ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ హాజరైన ఈసమావేశం డిసిపి అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈకార్యక్రమంలో పార్టీ సంస్థాగత ఎన్నికలపై వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని జిల్లాలో ప్రగతి పరుగులు పెడుతుందని వివరించారు. రాష్ట్రంలోనే ప్రఖ్యాత పుణ్యక్షేత్రం ఏడుపాయలకు ఇప్పటివరకు సిఎం హోదాలో ఎవ్వరు రాలేదని, కానీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చి ఏడుపాయల, చర్చి అభివృద్ధికి వందలకోట్లు నిధులు మంజూరు చేశారని తెలిపారు. గత పాలకులు పదేళ్ల పాటు అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని, కానీ కాంగ్రెస్ వచ్చిన తర్వాత అభివృద్ధి ప్రజలకు తెలుస్తుందని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో వచ్చిన ధరణి కెసిఆర్ కుటుంబానికి మాత్రమే పనిచేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన భూమాతతో అన్ని భూసమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 22 వేల కోట్లు ఏకకాలంలోనే రైతు రుణమాఫీచేసిన ఘనత ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధితో బిఆర్ఎస్ ఆగమాగం అవుతుందని, రజతోత్సవ సభ కూడా పూర్తిగా ఫెయిల్ అయిందని విమర్శించారు. మెదక్ ప్రజల కోసం మెడికల్ కళాశాల, సెంట్రల్ మెడికల్ స్టోర్, 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ కళాశాల తీసుకువచ్చామని తెలిపారు. సంస్థాగత ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ కాంగ్రెస్‌లో రెండు విధాల నేతలు, కార్యకర్తలు ఉన్నారని, ఎన్నికలు ముందు వచ్చిన, గతంలో ఉన్నవారు ఉన్నట్టు చెప్పారు. పార్టీ కోసం కృషిచేసే ప్రతి ఒక్కరికి సముచిత స్థానంకోసం పదవులకోసం దరఖాస్తులు తీసుకుంటామని చెప్పారు. పార్టీ నియోజకవర్గంలో రెండు బ్లాక్‌లుగా ఏర్పాటు చేసి పదవులు ఇచ్చేలా అధిష్ఠానం కృషి చేస్తుందని చెప్పారు. పార్టీలో ఉండి పార్టీకోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరు పదవులు పొందాలన్న ఉద్దేశ్యంతో పదవులకు దరఖాస్తులు తీసుకుని, పరిశీలన చేస్తామని చెప్పారు. ఇందులో ప్రతి ఒక్క కార్యకర్త దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌నేతలు ఆవుల రాజిరెడ్డి, సుఖాసినిరెడ్డి, చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, సుప్రభాతరావు, పల్లె రామచందర్ గౌడ్, చంద్రపాల్, హఫీజ్‌తోపాటు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం టెర్రరిస్టుల దాడిలో పహల్గాంలో మృతిచెందిన మృతుల కుటుంబాలకు సమావేశంలో అందరూ నివాళి అర్పించారు.

## బసవ జయంతిని పుర్కరించుకుని రక్తదాన శిబిరం
-శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**
ఈనెల 30 విశ్వగురువు మహాత్మా బసవేశ్వర జయంతిని పురస్కరించుకుని రాష్ట్రీయ బసవదళ్ ఆధ్వర్యంలో పట్టణంలోని దత్తగిరి కాలనీ బసవ మండపంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాలను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్రీయ బసవదళ్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్‌పాటిల్, పట్టణఅధ్యక్షులు డాక్టర్ శరణప్ప, రాష్ట్ర మహిళాఉపాధ్యక్షురాలు వినయ పాటిల్, జహీరాబాద్, ఝరాసంగం మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అశోక్ శేరి, నాయకులు నామ రవికిరణ్, మాజీ పట్టణ అధ్యక్షులు మోహియుద్దీన్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మహిళా నాయకురాలు పద్మజ, తులసిదాస్, సందీప్‌రాజ్, నగేష్, డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## గన్‌పార్క్ వద్ద నివాళులు అర్పించిన కార్పొరేటర్


నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్, బిఆర్ఎస్ రాష్ట్రనేత

**రామచంద్రాపురం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**
ఈనెల 22న జమ్ము కాశ్మీర్ అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్‌లో ఉగ్ర దాడిలో ఆసువులు బాసిన 28మంది పర్యాటకుల ప్రాణాలకు గౌరవం తెలుపుతూ పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులకు నిరసనగా హైద్రాబాద్ లోని గన్‌పార్క్‌వద్ద అమరవీరుల స్తూపంవద్ద ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమంలో భారతీనగర్, పటాన్‌చెరు డివిజన్ కార్పొరేటర్‌లు వెన్నవరం సింధూ, మెట్టు కుమార్‌యాదవ్, బిఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డిలు పాల్గొని నివాళులు అర్పించారు. భారతదేశంపై దాడికి తెగబడిన పాకిస్తాన్‌కు తగురీతిలో కోలుకోలేని దెబ్బతీయాలని పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభ కాంగ్రెస్‌కు చెంపపెట్టు
-బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శివగారి అంజయ్య

**చేర్యాల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ 17నెలల పాలనలో వైఫల్యాలు, అబద్ధపు హామీలు, దౌర్జన్యాలకు బిఆర్ఎస్ నిర్వహించిన రజతోత్సవసభ చెంపపెట్టులాంటిదని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శివగారి అంజయ్య అన్నారు. మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో అంజయ్య పాల్గొని మాట్లాడుతూ ఈనెల 27న నిర్వహించిన బిఆర్ఎస్ సభకు కాంగ్రెస్ పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఘనవిజయంగా ముగిసిందని ఆయన అన్నారు. రానున్నరోజుల్లో కాంగ్రెస్‌పార్టీ కనుమరుగై టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. అందుకు బిఆర్ఎస్ నిర్వహించిన రజతోత్సవ సభనే నిదర్శనమని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 17నెలల్లో తెలంగాణను అన్నిరంగాల్లో ఆగం చేసిందని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రశ్నిస్తే ఒక్క మంత్రి కూడా సమాధానం చెప్పలేనిస్థితిలో ఉన్నారన్నారు. సభకు వచ్చిన ప్రజలనుచూసి కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. సమావేశంలో పలువురు బిఆర్ఎస్ నాయకులున్నారు.

## నాయిబ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలి
-సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అందోల్ కృష్ణ


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అందోల్ కృష్ణ

**చౌటకూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**
నాయిబ్రాహ్మణులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని సర్పంచుల ఐక్యవేదిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు అందోల్ కృష్ణ అన్నారు. మండలకేంద్రమైన చౌటకూరులో మంగళవారం ఏర్పాటుచేసిన నాయిబ్రాహ్మణుల మండలసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణ నాయిబ్రాహ్మణులను ఉద్దేశించి మాట్లాడుతూ నాయిబ్రాహ్మణులు దశాబ్దాల తరబడి ఆర్థికంగా అసమానతలు ఎదుర్కొంటున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. కులవృత్తిలో మినహాయిస్తే మిగతా ఏరంగంలోనూ నాయిబ్రాహ్మణులు రాణించిన దాఖలాలులేవని విచారం వ్యక్తంచేశారు. నాయిబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వందృష్టికి తీసుకుపోయి పరిష్కారం అయ్యేలా తనవంతు కృషిసల్పుతానని హామీనిచ్చారు. ఈసందర్భంగా నాయిబ్రాహ్మణులసంఘం చౌటకూరు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణను నాయిబ్రాహ్మణులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయిబ్రాహ్మణులసంఘం మండల అధ్యక్షులు బోనోళ్ల గంగారా,మామిళ్ల నాగభూషణం, శివకాంతం,మురళీ,వీరన్న,రాజరాం చెర్యాల ఆంజనేయులు,సత్తయ్య,హరీష్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పోలీస్ వాహనాలకి ఉపయోగించిన విడిభాగాలు, టైర్లు, బ్యాటరీల వేలంపాట

**మెదక్ అర్బన్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**
ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.ఉదయ్‌కుమార్ రెడ్డి ఐపిఎస్ మాట్లాడుతూ పోలీస్‌వాహనాలకి ఉపయోగించిన విడిభాగముల, టైర్స్, బ్యాటరీల వేలంపాటలో ఆసక్తిగలవారు పాల్గొనాలని సూచించారు. ఇందుమూలంగా జిల్లా ప్రజలకు, ఆసక్తి గల వ్యాపారులకు తెలియజేయునది ఏమనగా, జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో, పోలీస్‌శాఖ వాహనాలకు వాడబడినటువంటి, కాలపరిమితి పూర్తి అయినటువంటి టైర్లు, బ్యాటరీలు, విడిభాగములను మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న పాత ఎఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో తేది: 05/05/2025 రోజు ఉదయం 10గంటలకు వేలంపాట వేయడం జరుగుతుంది. కావున ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొని ఇట్టి వాహనాల టైర్లు, బ్యాటరీలు, విడిభాగాలను తమస్వంతం చేసుకోవాలని సూచించారు. ఎవరికైనా ఏదైనా సమాచారం కావాలంటే రిజర్వ్ ఇన్స్పెక్టర్ శైలందర్ 8712657912ని సంప్రతించాలని అన్నారు.

## అపరేషన్ కగార్ నిలిపివేయాలి
-టిపిసిసి కార్యదర్శి యాదగిరి


విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు యాదగిరి

**నంగునూర్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**
ఆపరేషన్ కగార్ కాల్పులకు విరమణ ప్రకటించి శాంతిచర్చలు జరపాలని టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి డిమాండ్‌చేశారు. మంగళవారం నంగునూర్ మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. చర్చలకు సిద్ధమని ఇప్పటికే మావోయిస్టులు ప్రకటించిన నేపథ్యంలో కేంద్రసర్కారు ముందుకురావాలన్నారు. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లోని అన్నిరాజకీయపార్టీలతో మాట్లాడి ప్రభుత్వం సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. చర్చలద్వారా మాత్రమే శాంతిని నెలకొల్పడం సాధ్యమవుతుందన్నారు. కేంద్రసర్కారు జనజీవనస్రవంతిలో కలిసేలా ప్రోత్సహించి వారికి జీవనోపాధి కల్పించడానికి కృషిచేయాలన్నారు. ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు తప్పెట శంకర్, అశోక్‌గౌడ్, కనకయ్య, నాగరాజు, తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్, రాజు, కారేష్‌రెడ్డిలు పాల్గొన్నారు.